క్లుప్తంగా

అమ్మవారికి కె.కె.రాజు పూజలు



అమ్మవారి పండగలో పాల్గొన్న కె.కె.రాజు

సీతంపేట: నియోజకవర్గం పరిధి 25వ వార్డు సీతంపేటలో జరుగుతున్న గ్రామ దేవత కనకమాంబ అమ్మవారి పండగలో వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా పోతుబంతి హరి బ్రదర్స్ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతుబంతి హరికృష్ణ, ముప్వల సంతోష్, బోగవిల్లి గోవింద్, నూకరాజు, సంతోష్, నాగు, అప్పలరాజు, సూరిబాబు, శివ, గణేష్ నగర్ శివాలయం హరుబాయ్స్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థి అదృశ్యంపై ఫిర్యాదు



దుర్గా శశాంక్ (ఫైల్)

మద్రిపాలెం: పరీక్ష ఫెయిల్ అయినందుకు మనస్థాపంతో ఓ ఇంటర్ విద్యార్థి ఇంట్లో నుండి వెళ్లిపోయిన ఘటన కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనకాపల్లికి చెందిన దుర్గా సాయి శశాంక్ (17) మద్రిపాలెంలో ఓ ప్రైవేట్ కాలేజీలోని హాస్టల్లో ఉంటూ ఇంటర్ చదుతున్నాడు. వేసవి సెలవుల నేపథ్యంలో జ్ఞానాపురంలో ఉంటున్న అతని అమ్మమ్మ ఇంట్లో ప్రస్తుతం ఉంటున్నాడు. ఇటీవల ఇంటర్ ఫలితాలు విడుదల కావడంతో సదరు విద్యార్థి ఫెయిల్ అయినట్టు తెలుసుకుని అమ్మమ్మతో బయటికి వెళ్తున్నట్టు చెప్పి వెళ్లిపోయాడు. అతను ఎంతకీ ఇంటికి చేరుకోకపోవడంతో శశాంక్ అమ్మమ్మ అనకాపల్లిలో ఉంటున్న అతని తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు అంతటా వెతికినా కుమారుడి జాడ తెలియరాలేదు. దీంతో కంచరపాలెం పోలీసులకు తండ్రి చిన్నబాబు ఫిర్యాదు చేశారు. సీఐ చంద్రశేఖర్ నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ అబద్ధం కేసు దర్యాప్తు చేపట్టారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ఈఏపీసెట్‌లో శ్రీవిశ్వ విజయభేరి

సీతంపేట: ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో శ్రీవిశ్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించారని కళాశాల చైర్మన్ కె.ధర్మరాజు, డైరెక్టర్ పి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జి.గురుచరణ్ 147వ ర్యాంకు, సిహెచ్ మోద సాయి సాకేత్ 160, ఎస్.నాగ లలిత శ్రావ్య 181, బి.వర్షిణి 184, బి.శ్రావణి 259, జి.ఉష శ్రీ 396, షేక్ నిజాముద్దీన్ 343, కె.వి.కుటుంబ్ నిహార్ 383, సిహెచ్ వెంకట హేమ వర్ధన్ 472, యు.జయంత్ కుమార్ 519, ఎం.రాజేష్ 528, డి.అజయ్ 553 ర్యాంకులు సాధించారు. వెయ్యిలోపు 28 మంది, 5వేల లోపు 162 మంది, 10వేల లోపు 320 మంది ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

ఈఏపీసెట్‌లో ఎసెంట్ సత్తా

మద్దిలపాలెం: ఏపీఈఏపీ 2025 ఫలితాల్లో ఎసెంట్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సొంతం చేసుకున్నారని డైరెక్టర్ జి.నాగేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థి గుల్లిపల్లి శివరామ్‌నాయుడు 130వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. వెయ్యిలోపు 130, 229, 265, 271, 336, 447, 451, 485, 540, 568, 578, 760, 915 ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. అలాగే 38 మంది విద్యార్థులు 5వేల లోపు ర్యాంకులు సాధించారన్నారు. ఈ అద్భుత విజయం వెనుక తమ డైరెక్టర్లు, అధ్యాపక బృందం కృషి ఉందని కొనియాడారు. విద్యార్థులందరినీ అభినందించారు.

వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్ నియంత్రణ

జగదాంబ: తొమ్మిది నుంచి పద్నాలుగేళ్ల ఆడపిల్లలకు సెర్వారాక్ వ్యాక్సిన్ వేయడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నియంత్రించవచ్చని జిల్లా ఆరోగ్యశాఖ మాజీ అధికారి డాక్టర్ సరోజిని అన్నారు. సోమవారం పాత పోస్టాఫీసు మత్స్యకారుల భవనంలో జర్నలిస్టుల ఆడపిల్లలకు సెర్వారాక్ వ్యాక్సిన్ రెండవ డోస్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాక్సిన్ ద్వారా వైరస్‌ను అరికట్టగలమన్నారు. ఈ వ్యాక్సిన్ వేసుకునే ఆడపిల్లలకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. షిరీన్ రెహ్మాన్ ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వుడా చైర్మన్ రెహ్మాన్, షిరీన్ రెహ్మాన్, ఏపీ డబ్ల్యుజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ రావు, జి.శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు జి. వల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పండగ శోభ

- సీతమ్మపేట, అక్కయ్యపాలెం గ్రామ దేవతల పండగల సందడి
- నేడు సీతంపేటలో కనకమాంబ అమ్మవారి ప్రధాన పండగ
- విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్న గ్రామ వీధులు
- ఈనెల 17న అక్కయ్యపాలెంలో ముత్యమాంబ అమ్మవారి ప్రధాన పండగ



సీతంపేట త్రిశక్తి ఆలయంలో కనకమాంబ అమ్మవారు

సీతంపేట: గ్రామ దేవతల పండగలకు ఆలయాలు ముస్తాబు అయ్యాయి. సీతంపేట, అక్కయ్యపాలెం గ్రామ దేవతల పండగలతో ఆయా గ్రామాల్లో పండగ వాతావరణంతో సందడి నెలకొంది. సీతమ్మపేట గ్రామ దేవత కనకమాంబ అమ్మవారి పండగ అలాగే, అక్కయ్యపాలెం గ్రామ దేవత ముత్యమాంబ అమ్మవారి పండగ శోభతో గ్రామాలు కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది భారీ ఎత్తున పండగలు జరపడానికి ఆలయ కమిటీలు, గ్రామ పెద్దలు సిద్ధమవుతున్నారు. సీతంపేట గ్రామ దేవత త్రిశక్తి ఆలయంలో కొలువైన కనకమాంబ అమ్మవారి మహోత్సవానికి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ప్రతినిధులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం అమ్మవారి తొలేళ్లు నిర్వహించారు. మంగళవారం కనకమాంబ అమ్మవారి ప్రధాన పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కనకమాంబ అమ్మవారి ఆలయాన్ని, ఆలయ మండపాన్ని పూల దండలు, వేప మండలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామంలోని ప్రధాన రహదారితో పాటు, అనుబంధ రహదారులన్నీ విద్యుత్ దీపాలు, ఎల్ఈడీ ఆర్చిలు, కటౌట్లతో సుందరంగా తీర్చిదిద్దారు. ఆ రోజు సేవా గరిడీలు, పులివేషాలు, కోయ డ్యాన్సులు, ధూంధాం డ్యాన్సులు, నేల డ్యాన్సులు, తప్పిటగుళ్లు, కర్రసాము, బండ్ల వేషాలు, కోలాటం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ దీపాలంకరణ, బాణసంచా అనుపు మహోత్సవానికి ప్రత్యేక ఆకర్షణంగా నిలవనున్నాయి. అదే రోజు సాయంత్రం సీతంపేట మెయిన్‌రోడ్ దుర్గాగణపతి ఆలయం వద్ద డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైభవంగా నిర్వహిస్తున్న గ్రామ దేవత పండగకు ఆహ్వానిస్తూ ఉత్సవ కమిటీ గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి ఆహ్వాన పత్రాలు అందజేసింది.



ముస్తాబైన సీతంపేటలోని త్రిశక్తి ఆలయం



అక్కయ్యపాలెంలోని మూడు గుళ్ల వద్ద ముత్యమాంబ అమ్మవారు



సీతంపేటలో ఆకట్టుకుంటున్న విద్యుత్ దీపాలంకరణ



విద్యుత్ దీపాలంకరణతో మెరిసిపోతున్న సీతమ్మపేట ప్రాంతం



అక్కయ్యపాలెం గ్రామ దేవత ముత్యమాంబ పండగ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

అక్కయ్యపాలెంలో..

అక్కయ్యపాలెం గ్రామ దేవత ముత్యమాంబ అమ్మవారి పండగను ఘనంగా నిర్వహించడానికి గౌరీ సేవా సంఘం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 3వ తేదీ నుంచి 24వ తేదీ వరకు అమ్మవారి పండగ వైభవంగా జరుగుతుంది. జూన్ 10వ తేదీన కుంచుమాంబ ఉత్సవం, 16న పుట్ట బంగారమ్మ వేడుకలు, ముత్యమాంబ తొలేళ్లు, 17వ తేదీన ముత్యమాంబ అమ్మవారి ప్రధాన పండగ జరగనుంది. అక్కయ్యపాలెం మూడుగుళ్ల వద్ద కొలువైన కుంచుమాంబ అమ్మవారి ఆలయం పండగకు ముస్తాబవుతోంది. అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్ మహారాణి పార్లర్ కూడలి నుంచి దొండపర్తి జంక్షన్ వరకు, 80 అడుగులరోడ్, జగన్నాథపురం, శ్రీనివాసనగర్, నందగిరినగర్‌లో ప్రధాన రహదారులన్నీ విద్యుత్ దీపాలు, ఎల్ఈడీ ఆర్చిలు, కటౌట్లతో అలంకరించారు. ప్రధాన పండగలో పలు సాంస్కృతిక, సాంప్రదాయ కార్యక్రమాలతో ఉత్సవం కనుల పండువగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.



అక్కయ్యపాలెంలో విద్యుత్ కాంతులతో ముత్యమాంబ ఆలయం

వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభం



వాకింగ్ ట్రాక్ పనులు ప్రారంభిస్తున్న బుచ్చయ్య, వరప్రసాద్ తదితరులు

మురళీనగర్: స్థానిక వాకర్స్ పార్కులో సందర్శకులు, వాకర్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న అధునాతన వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సనపల భానుప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్కు పూర్వ అధ్యక్షుడు ఎస్.బుచ్చయ్య, వైశాఖి స్పోర్ట్స్ పార్కు అధ్యక్షుడు సనపల వరప్రసాద్ కొబ్బరికాయలు కొట్టి సంయుక్తంగా పనులు ప్రారంభించారు. ఈ ట్రాకు నిర్మాణానికి రూ.19 లక్షల 90 వేలు జీవీఎంసీ నిధులు మంజూరయ్యాయి. బుధవారం నుంచి పూర్తి స్థాయిలో పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్-101 గవర్నర్ కె.ద్వారకానాథ్, వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షురాలు బి.విజయలక్ష్మి, కార్యదర్శి సీహెచ్ ప్రసాదరావు, సహాయ కార్యదర్శి ఎస్.ప్రకాశరావు, కోశాధికారి ఆర్.నాగేశ్వరరావు, వైశాఖి స్పోర్ట్స్ పార్కు కార్యదర్శి రాజు, కె.వెంకటరావు, ఎం.వెంకటరావు, వనితా వాకర్స్ కార్యదర్శి జయ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా డ్రామా పోటీల్లో వాల్తేర్ డివిజన్ ఘనత



పోటీల్లో తృతీయ స్థానం సాధించిన వాల్తేర్ డివిజన్ కల్చరల్ అసోసియేషన్ బృందం

తాటిచెట్లపాలెం: బుసావల్‌లో ఈ నెల 6వ తేదీన జరిగిన ఆలిండియా హిందీ డ్రామా పోటీల్లో ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్ మూడో స్థానం కైవసం చేసుకుంది. ఆ వివరాలను వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరు ప్రదర్శించిన 'ఆఖే' నాటికకు మూడో బహుమతి లభించింది. ఒక అంధుడు తన జీవితంలో చూపు వచ్చిన తర్వాత ఎలా చెడ్డవాడైపోయాడో వీరు ప్రదర్శించిన నాటిక ద్వారా తెలియజేశారు. సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ధర్మవీర్ మీనా చేతుల మీదుగా ఈ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా వాల్తేర్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోరా, ఏడీఆర్ఎంలు మనోజ్‌కుమార్ సాహూ (ఆపరేషన్స్), ఈ శాంతారాం (ఇన్‌ఫ్రా), ఇతర అధికారులు ఈ ఘనత సాధించిన వాల్తేర్ డివిజన్ కల్చరల్ అసోసియేషన్ బృంద సభ్యులను అభినందించారు.

పల్లాకు ఘన నివాళి



పల్లా సింహాచలం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కె.కె.రాజు తదితరులు

సీతంపేట: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ శాసన సభ్యుడు పల్లా సింహాచలం ఇటీవల పరమపదించిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు సీతమ్మపేటలోని గల వారి నివాసానికి వెళ్లి పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. ముందుగా పల్లా సింహాచలం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు అనిల్‌కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, స్టాండింగ్ కమిటీ మెంబర్ సేనాపతి అప్పారావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, మాజీ కార్పొరేటర్ ముప్వల పోలారావు, సీనియర్ నాయకులు వుడా రవి, ద్రోణంరాజు శ్రీవత్సవ్, సతీష్ వర్మ, కిరణ్‌రాజు, నీలిరవి, గుజ్జు వెంకటరెడ్డి, ముప్వల సంతోష్, భోగవిల్లి గోవింద్, హరి, పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు చట్టాలు పునరుద్ధరించాలి



కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు

మహారాణిపేట: దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షుడు పి. నారాయణ అన్నారు. ఆ చట్టాల రద్దును నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు, నారాయణ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమల్లో ఉందన్నారు.70 ఏళ్ల తర్వాత ఈ రెండు చట్టాలు రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్టుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని శ్రీనుబాబు డిమాండ్ చేశారు. అలాగే అటాక్స్ కమిటీలు, ఇతర ప్రభుత్వ కమిటీల్లో కూడా జర్నలిస్టు సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాల్సిందేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కొరవడిందని, ఉద్యోగ భద్రతతో పాటు వేతనాల చెల్లింపులు, దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షుడు ఇరోతి ఈశ్వర్ రావు, కార్యదర్శి కె. మదన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కేవీ శర్మ, చక్రి, నాయుడు, సత్యనారాయణ. నగేష్ బాబు, శ్రీ లత, మాధవి గౌతమ్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి నిందితులు

తాటిచెట్లపాలెం: విశాఖ మీదుగా అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను రైల్వే పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ధనుంజయనాయుడు ఆధ్వర్యంలో ఎస్ఐ కె. శాంతారావు, ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ తమ సిబ్బందితో రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాంలలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో తెలంగాణ రాష్ట్రం, నిజామాబాద్ జిల్లాకు చెందిన పెలియ రామ్‌సింగ్, కామారెడ్డి జిల్లాకు చెందిన బస్సి మురారీ ఒడిశా రాష్ట్రం మాచ్ ఖండ్ నుండి సికింద్రాబాద్‌కు అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు రూ. 68,950 విలువ గల 13.79 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జీఆర్‌పీ సిబ్బందికి అప్పగించారు. జీఆర్‌పీ సిబ్బంది నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

బాలకార్మిక వ్యతిరేక మాసం పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న జేసీఎల్ రామారావు, డీసీఎల్ సునీత తదితరులు

సీతంపేట: అంతర్జాతీయ బాలకార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రో చైల్డ్ గ్రూప్, విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో జాయింట్ లేబర్ కమిషనర్ ఎం.రామారావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ ఎం.సునీత అక్కయ్యపాలెంలోని కార్మిక శాఖ కార్యాలయంలో ప్రచార పోస్టర్లు ఆవిష్కరించారు. బాలలు పనిచేసే వాతావరణాన్ని కాదు, చదువుకునే వాతావరణాన్ని సృష్టిద్దాం, పురోగతి స్పష్టంగా కనిపిస్తోంది, కానీ ఇంకా చేయవలసింది ఉంది, మన ప్రయత్నాలు వేగవంతం చేద్దాం అనే నినాదంతో పోస్టర్లు రూపొందించారు. ఈ పోస్టర్లు నగరంలో పలు ప్రాంతాలలో ప్రదర్శించి బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని లేబర్ కమిషనర్ రామారావు సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కార్యదర్శి బి. హరి, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

వైభవంగా స్వామి కల్యాణం రాట

అల్లిపురం: టూటౌన్ దరి శ్రీ శివరామకృష్ణ దేవస్థానంలో వేంచేసిన ఉమా చంద్రమౌళీశ్వర స్వామి వార్షిక దివ్య కల్యాణోత్సవాలకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఆలయ అర్చకుడు భార్గవ శర్మ, వేదపండితులు కల్యాణం రాట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

తక్షణం సమస్యలు పరిష్కరించాలి



అర్జీదారుతో మాట్లాడుతున్న జెడ్సీ మల్లయ్యనాయుడు

జగదాంబ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జీవీఎంసీ జోన్-4 జోనల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు అన్నారు. సోమవారం జోన్-4 కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యూసీడీ నుంచి 2, రెవెన్యూ విభాగం నుంచి 3, టౌన్‌ప్లానింగ్ నుంచి 1 వినతులు వచ్చాయి. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ గ్రీవెన్స్ సెల్ ద్వారా వచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. అర్జీలతో వచ్చిన ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదన్నారు. అర్జీలో ఇచ్చిన ఫోన్ నంబర్‌కు సమస్య పరిష్కారం అయ్యిందా లేదా అని అర్జీదారులను అడిగి తెలుసుకోవాలన్నారు. పరిష్కరించిన సమస్యలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో కృష్ణంరాజు, ఇంజినీరింగ్ అధికారి నర్సింహారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ, యూజీడీ, ఎలక్ట్రికల్ ఏఈలు, తాగునీటి విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకమాంబ తొలేళ్లు



భక్తులు మొక్కుబడులు తీర్చుకోవడానికి తెచ్చిన పైడిమాంబ అమ్మవారి ఘటాలు



కనకమ్మ ఆలయం వద్ద అలరించిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్ ప్రదర్శన

సీతంపేట: స్థానిక గ్రామదేవత కనకమాంబ అమ్మవారి పండగలో భాగంగా సోమవారం సాయంత్రం తొలేళ్ల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము వరకు పూజలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. మొక్కుబడులు తీర్చుకోవడానికి అమ్మవారి ప్రతిమలు (ఘటాలు) ఎరుకమాంబ గుడి నుంచి భక్తులు తలపై పెట్టుకుని సీతంపేట రాధాకృష్ణ ఆలయం వరకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి నాయుడు వీధిలో ఉన్న అమ్మవారి సదరం పట్టుకు తీసుకెళ్లి రాత్రంతా పూజలు చేస్తామని భక్తులు తెలిపారు.

ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి



నిరసనలో పాల్గొన్న ఎస్జీటీ ఉపాధ్యాయులు.

టీచర్స్ రోడ్డు: సెకండరీ గ్రేడ్ టీచర్ల (ఎస్జీటీలకు)కు మాన్యువల్ పద్ధతిలోనే బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించాలని విశాఖ జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకుడు డి.గోపీనాథ్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఉపాధ్యాయులు నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి గోపీనాథ్ మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎస్జీటీలకు మాన్యువల్ కౌన్సెలింగ్‌కు అవకాశం కల్పించాలన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారు 2,500 నుంచి 3,000 మంది ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత వెబ్ కౌన్సెలింగ్ విధానంలో ఒక్కో ఉపాధ్యాయుడు నెట్ సెంటర్‌కు వెళ్లి వేల సంఖ్యలో వెబ్ ఆప్షన్లు నమోదు చేయడం కష్టసాధ్యంగా మారిందన్నారు. అన్ని ప్రాంతాలపై పూర్తి అవగాహన లేకపోవడంతో ఎక్కడికి బదిలీ అవుతామోనని ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే మాన్యువల్ కౌన్సెలింగ్ అయితే ఖాళీగా ఉన్న పాఠశాలలను చూసి.. తమకు నచ్చిన స్థానాన్ని ఎంపిక చేసుకునే సౌలభ్యం ఉంటుందని వివరించారు. విజయవాడలో జరగనున్న 'విద్యాభవన్'ముట్టడికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. నాయకులు టి.రామకృష్ణ, జి.చిన్నబ్బాయి, ఆరుద్ కుమార్, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ఈఏపీసెట్‌లో నారాయణ ప్రభంజనం

డాబాగార్డెన్స్: ఏపీ ఈఏపీసెట్-2025 ఇంజినీరింగ్ ఫలితాల్లో నారాయణ హాస్టల్ విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ఫలితాలను సాధించారని డీజీఎం డి.హనుమంతరావు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో టాప్ 500లో 20 ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. పీటీ ఆనంద్ చక్రవర్తి 45వ ర్యాంకు, కేవీ అరవింద్ కుమార్ 64, పి.ఆదివిష్ణు సుబ్రహ్మణ్యం 80, పి.శ్రీహర్ష వర్ధన్ 88వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. వీరితో పాటు బి.లక్ష్మీనివాస్ (148), ఎం.పూర్ణ సాయి (159), పి.ప్రశాంత్ కార్తీక్ (166), డి.శ్రీకర్ (181), టీజీ విజయ్ కాశ్యప్ (190), ఎల్.సాయి ప్రియతమ్ (218), టీఎస్ఎస్‌బీ చంద్ర అగస్త్య (219), పొట్నూరు కార్తీక్ (224), బి.ఈశ్వర్ తనూజ్ (296), టి.మనోహర్ (308), కుమిలి నవదీప్ (325), కాలపురెడ్డి యశ్వంత్ (355), కేజేకే మహేంద్ర (466), జె.హిమచరణ్ (468), ఎన్‌వీ సాయి నిఖిలేష్ (484), ఎ.సాత్విక్ (498) ర్యాంకులు సాధించారు. అలాగే అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో సూర్య చరణ్ 10వ ర్యాంకును సాధించగా, వై.షమీర్ కుమార్ 75, జి.జాహ్నవి 100వ ర్యాంకు సాధించారు. జి.శృతి హాసిని (105), ఎల్.సాయి శ్వేత (117), జె.సహజ (128), టి.విశ్వక్ (162), ఎస్.శ్రీధర్ (202), పి.జుహిత (238), బీడీ భార్గవి (239), పి.హర్షిత్ (351), ఎం.జె.ఎస్. శ్రీవైష్ణవి (425), జి.నవ్యశ్రీ (496) కూడా 500 లోపు ర్యాంకులను సొంతం చేసుకున్నారు.